

# కలపెట్టిన కలవరం

రచన : టి. యస్. మూర్తి

అయ్యగారు ఇంకా నిద్రలేవలేదటే సుబ్బులు, మేడమెట్లు దిగివస్తున్న పనిమనిషి సుబ్బులను అడిగింది అమ్మాజి.

"సుబ్బులు తలనోమారుయెత్తి అమ్మాజి వైపు చూసింది. లేదమ్మ ఇంకా లేవలేదు." చిరునవ్వుతో జవాబిచ్చింది. ఎప్పుడు చిఱునవ్వుతో మాట్లాడటం ఆమెకో ఆనందం.

"సరే నీవు వెళ్ళి యింటిలో పనిచూడు. ఆ తరువాత అయ్యగారికి వేడినీళ్ళు సిద్ధం కావాలి అంటూ అమ్మాజి మేడమెట్లెక్కింది.

"సుబ్బులు చకచక మేడమెట్లుదిగి పెరటిలోకి వెళ్లింది.

"రెండు నిమిషాల తరువాత మేడమీద ఓ గదిముందు ఆగి తలుపులు గట్టిగా తట్టింది. జవాబుమాత్రం లోననుండి నాలుగైదుక్షణాల దాకా రాలేదు. ఆమెకు కోపం రాకపోయినా, చాలా ఆశ్చర్యంవేసింది. ఎప్పుడూ ఇంత మొద్దునిదుర పొయ్యేవారు కాదే. నిజంగా నిద్రపోతున్నారా లేక నన్ను ఆటలు పట్టస్తానికి ఇలా చేస్తున్నారా ఆలోచించసాగింది. ఆమె కళ్ళు జిగేల్‌మన్నాయి తలుపులు తెరుచుకొన్నాయి ఆతృతగా పవిటచెంగు సరిజేసుకొంటూ లోనికెళ్ళింది.

"తలుపుతీసి జనార్ధన్ తిరిగి మంచంమీద పవ్వళించాడు. తిరిగి క్షణములో అతనికళ్లు మూసుకొన్నాయి.

అమ్మాజి భర్తమంచంమీద కూర్చుంది. నిండా దుప్పటికప్పుకొని నిద్రపోతున్న భర్త వైపు ఆప్యాయంగా చూసింది. ఏమండి మిమ్మల్నే ఇదేం నిదురండి ఎనిమిది గంటలు దాటిపోతున్నా ఇంకా నిద్రావస్తలోనే వున్నారు. అతను కప్పుకొన్న దుప్పటిని లాగి ప్రక్కన వేసింది.

కాని అతగాడు కళ్ళుఅయినా తెరువలేదు.

'అబ్బా యిదెక్కడ నిదుర రాత్రి ఏడున్నరకే లేవమన్నారు. ఇప్పుడు ఎనిమిదిదాటినా ఇంకా మీరు మెలుకువే రాలేదు.' ఈసారి కొద్దిగా గట్టిగా పూపింది.

"జనార్ధన్ బద్ధకంగా కళ్ళుతెరిచి, అప్సరసలా తనమంచముమీద కూర్చున్న భార్య వైపుచూశాడు. నిజంగా నా అర్ధాంగి అమ్మాజియేనా సందేహము కలిగిందతనికి."

"మీ ప్రవర్తన ఇవాళ పూర్తిగా మారిపోయింది. మిమ్మల్ని చూస్తొంటే నాకు ఆశ్చర్యంగావుంది. అమ్మాజి భర్తకళ్లలోకి సూటిగా చూస్తు అన్నది.

"తనభార్యే అని రెండు క్షణాల తరువాత ధృవపరుచుకొన్నాడతను. ఇంకా నిదురపోవాలనిపిస్తుంది. మధురమైన నిదురనుండిలేవకు శ్రీమతి అన్నాడు తిరిగి కళ్ళు మూసుకొంటూ.

"చాల్లేండి మీరు మీ మాటలు ఏడున్నరకు అర్జంటుపనివున్నదన్నవారు ఇంకా నిదుర పోతున్నారేం అని మళ్ళా అడిగింది.

"ఆపని రేపటికి వాయిదావేశానులే కళ్ళు మూసుకొనే జవాబిచ్చాడు.

చాల్లేండి పాడు నిదురకు ఎప్పుడూ అలవాటుపడకూడదు. రెండు భుజాలు పట్టుకొని అతన్ని కూర్చోబెట్టింది అమ్మాజి"

జనార్ధన్ నవ్వుతూ భార్యవైపు చూశాడు. తనింకా భార్యపట్టుకొనేవుంది ఇలా నా వైపు చూడండి.

ఓ క్షణంతరువాత అతను మైకాన్ని మరిచి తెలివిలోకి వచ్చాడు.

"ఆహా ఎంత అందముగా వున్నావు శ్రీమతి అన్నాడతను హేలనగా"

నిజంగా అమ్మాజి అందగత్తె. ఇరవై సంవత్సరాలకు మించని వయస్సు, బంగారాన్ని హేలనచేసే ఆమె వంటిరంగు. అందమైన నైపీముఖము, మిలమిల మెరిసేకళ్ళు సన్నటి నడుము ఆమెనుచూసిన వ్యక్తి అట్టే తన్మయంచెందే ఆకర్షణ ఆమెలో వుంది.

"ఎంత అందముగావున్నా ఈ అందమంతా మీ కొరకేగా"

"అంత అందమైన అతిలోకసుందరిని తన కళ్లముందు తనప్రక్క ఉంచుకొని చూస్తూ వూరుకోలేకపోయాడు. పైగా ఆమె సౌందర్యానికి ఆమెపై అన్నిటికి అతనికి సర్వాధికారం వుంది. అమ్మాజీని వివాహంచేసుకొన్న నూతన రోజులవి కర్తవ్యాలు సరిగా అర్ధంగాక అతను ఆలోచించాడు."

"అలా ఓమారు గడియారంవంక చూడండి తొమ్మిది కావస్తోంది. ఆమెమాటలు అతను వినిపించుకోలేదు. అప్పటికి ఆమెను చూసి అతను ఉవ్విళ్ళూరుతున్నాడు. వారంనుండి అనుభవిస్తున్న క్షణక్షణానికి అందం మారుతోంది గట్టిగా ఆమెను కావులించుకొన్నాడు.

"అమ్మాజి తన బుగ్గలను భర్తపెదాలకు ఆహుతి కానివ్వకుండా అరికట్టలేకపోయింది. అయిదు క్షణాలదాక అతనిబారినుండి తప్పుకోలేకపోయింది. ఎలాగో విడిపించుకొని తడి అయిన బుగ్గలను పవిటచెంగుతో తుడుచుకొంటూ ప్రక్కకు జరిగి కూర్చొంది.

"జనార్ధన్ గడియారం వైపు చూశాడు తొమ్మిది అవస్తోంది. ఆశ్చర్యపొయ్యాడు అబ్బా ఎంత నిదురపొయ్యాను."

"త్వరగా లేచి క్రిందకురండి! వేనీళ్ళు సిద్ధంగా మీకోసం నిరీక్షిస్తున్నాయి అంటూ అమ్మాజి క్రిందకు వెళ్లిపోయింది.

సంసారం సాగరం అంటారు ఎంతోమంది అదంతా శుద్ధ అబద్ధం. సంసారములోనే ఆనందంవుంది. అమ్మాజి కాపురానికి వచ్చిన వారంలోనే అతనిలో ఎన్నో ఆనందాలు అనుభవించాడు. కావలసినంత డబ్బు, హోదా అయిన వ్యాపారం, బంగారములాంటి భవనము, ఆ భవనములో చిలుకలాంటి తన భార్య, తన జీవితధన్యం, కాని అతన్ని బాధించేది ఒక్కటే ఒక్కసమస్య, అమ్మాజి వివాహానికిముందు, పక్కింటి ఒక అబ్బాయిని గాఢంగా ప్రేమించిందని, ఎంతోమంది చెప్పారు వివాహం జరిగాక. కాని అప్పుడు

చేసేదేముంది. అయినా యుక్తవయస్సులో ఉన్నప్పుడు యువతీ యువకులు ప్రేమించు కొంటూనే వుంటారు. వివాహం అయితే ఆ విషయాలు మరచిపోతుందని, అతను అను కొన్నాడు. తనభార్య అతనికోసం ఏదో దిగులు పెట్టుకొన్నట్లుగూడా ఎప్పుడూ కనుపించదు. ఆ చరిత్ర ఆమె పూర్తిగా మరచిపోతుందనే ఆమె నెప్పుడు సుఖపెట్టాలని తాపత్రయపడే వాడు. ఆమెకు కావలసిన ఆనందానికి కొరవ లేకుండా అందించేవాడు. ఆలోచిస్తూ జనార్దన్ మేడమెట్లుదిగి క్రిందకు వెళ్లాడు.

"ఇప్పుడు అమ్మాజి ఏంచేస్తుంటుంది. బహుశా తనకోసం నిరీక్షిస్తుంటుంది. త్వరగా యింటికి వెళ్ళాలి తనభార్యను చూడ్డానికి. అందమైన ఆమె బుగ్గలను ఒక్కమారు ముద్దు పెట్టుకోవాలి. అప్పుడేమంటుంది "చాల్లేండి అంటూ సిగ్గుతో తనచేతులను ఆమెమీదనుండి తీసివేయడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు ఏమిచేయాలి. ఆమె నన్నుని నడుముకు తన చెయ్యి పెనవేసి తనముందుకు తీసుకోవాలి. శ్రీమతి నీవు చాలా సౌందర్యవతివి. అబ్బే ఆ వాక్యం అంత బావుల్లేదు. దేవకన్యా

తీసివున్నాయి. జనార్ధన్ హృదయం గతుక్కు మంది. అతనికేవో మాటలు వినిపించాయి. ఆ మాటలు ఎవరివోకావు తన భార్యవే. తలుపులు తెరువకుండా ప్రక్కనేవున్న కిటికీవద్ద కెళ్ళాడు. చిన్నగా అందులోంచి లోనకు చూశాడు. హాల్లో ఓ కుర్చీలో ఇరవై రెండు సంవత్సరాలు ఓయువకుడు కూర్చునున్నాడు. అతనిముఖం అదోలావుంది. అమ్మాజి అతని ముందు నిలుచొంది ఇద్దరూ మౌనంగా పూరుకొన్నారు.



ఆరాత్రి జనార్దన్ కొన్ని ముఖ్యమైన పనుల వల్ల తనకార్యక్రమం పూర్తిఅయ్యేసరికి పదకొండు గంటలయింది. అగస్మాత్తుగా అప్పుడే ఆకాశం నల్లగా గాడాంథకారముగా మబ్బులు కమ్ముకొన్నాయి. గాలి విపరీతం గాలిస్తోంది. ఉరుములు భయంకరంగా ఘింకారిస్తున్నాయ్. కొన్ని క్షణాలలోనే వర్షం వస్తుందని వూహించుకొన్నాడు. ఆఫీసులో కూర్చొని చేతి గడియారాన్ని ఒకమారు చూసుకున్నాడు. పదకొండు అయిదు అయింది. అతనిమనస్సు ఆలోచనలకు పరుగెత్తింది.

అంటాను చిన్నగానవ్వి వూరుకొంటుంది. అలా అన్ననప్పుడు ఆమె ముఖములో ప్రత్యేకకాంతి కనుపిస్తుంది అదిచూసి మురిసిపోవాలి. అలా ఆలోచిస్తూ బయటకొచ్చిచూశాడు. మబ్బులు కొద్దిగా తేలిపొయ్యాయి ఆటోరిక్షాలో బయలు దేరాడు.

పావుగంట తరువాత తనయింటిముందు రిక్షా ఆగింది. రిక్షావాడికి నాలుగణాలుయిచ్చి జనార్ధన్ ఆత్రంగా పోర్టికోలోగుండా పంచలోకి వెళ్ళాడు. తలుపులు వారవాకిలిగా మాత్రం

"జనార్దన్‌గుండె గుబేల్‌మంది. భార్యను చూడాలని గంటలతరబడినుండి తియ్యని కలలుకంటున్న అతనిహృదయం నిరాశ అనే బంధములో కట్టుబడిపోయింది. ఆ యువకుడు ఎవరు అతనికి నా భార్యకు ఏమి సంబంధం పెళ్లికిముందే కొంతమంది వ్యక్తులు తనభార్యనుగురించి కొన్నిమాటలు చెప్పారు కాని, తను నమ్మలేక అమ్మాజిని పెళ్లిచేసుకొన్నాడు. ఒకవేళ అమాటలన్ని నిజమనేమో అతని మనస్సు తొందర తొందరగా ఆలోచించ సాగింది.

"రమేష్ మావారు వచ్చేటయం అయింది ఇంట్లో యెవ్వరూ లేరుకదా అని మన యిష్టం వచ్చినట్లు సంచరిస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆయన కంట్లో పడకుండాపోవునా. ఆ తర్వాత కదంతా అర్థం తిరుగుతుంది అప్పుడు మన జీవితాలే వేరుకావచ్చు దయవుంచి వెంటనే వెళ్లండి అంటున్న భార్యనుచూసి జనార్ధన్ మండి పొయ్యాడు ఒక్కవేటుతో భార్యను చంపాలనే కోపం అతనిలో ఉద్భవించింది.

అమ్మాజి నీ భర్తకు భయపడుతున్నావా నిన్ను ఏమైనా చేస్తాడని. ఏనాడూ నీవు భయ పడవద్దు. నీవంటిమీద దెబ్బపడితే నీ భర్త మరుక్షణములో స్వర్గానికి ప్రయాణం కావాలి. సరేకాని ఓచిన్నమాటచెప్పాలి ఇలా అన్నాడు.

"చెప్పండి అంది తీవిగా అమ్మాజి"

రమేష్‌ముఖములో చిఱునవ్వు ప్రసరించింది. ఇలా రా సుందరి అంటూ కుర్చీలో నుంచి కొద్దిగా క్రిందకువంగి అమెచిరకుచ్చిళ్లు గట్టిగా పట్టుకొని తనముందుకు లాక్కొని ఎందుకలా జాగుచేస్తావ్ నిజంగా మాటచెప్పాలి అంటూ తనచేతిని ఆమె వెనక్కు పోనిచ్చి గట్టిగా తనదేహానికి అతికించుకొని ఎఱ్ఱటి ఆమె బుగ్గలను గట్టిగా ముద్దుపెట్టుకొని పూర్తిగా ఆమెను తన రెండు చేతులతో బంధించాడు.

అనలే అగ్నిలా మండిపోతున్న జనార్ధనుకు ఆ దృశ్యాన్ని చూసేసరికి ఆగ్రహాన్ని అదుపులో పెట్టలేక వేసివున్న తలుపులను ఒక్క తన్నుతన్ని అమ్మాజి అంటూ పెద్దకేకపెట్టాడు. లోననుంచి జవాబురాలేదు. మరోతన్నుతన్ని కిటికిలోనుంచి లోనకుచూస్తూ అమ్మాజి అని కేకపెట్టాడు అప్పటికి హాల్లోవున్న అతను మటుమాయం అయ్యాడు.

జనార్ధనుకు కోపం విపరీతంగా పెరిగిపోతుంది. అటునుంచి దొడ్డిదారివైపువెళ్లాడు. అప్పుడే దొడ్డిదారినుంచి ఆ యువకుడు గోడ దూకి పరుగెత్తుతున్నాడు. ఆ దారినుండ యింట్లో ప్రవేశించి భార్యజుట్టుపట్టుకొని పోర్టికోలోకి లాక్కొచ్చాడు.

నేను ఏమి చేశానని నన్ను ఇలా హింస పెడుతున్నారు అంది బిత్తరపోతూ అమ్మాజి.

"ఛీ! నీచురాల లక్షాధికార్ల అమ్మాయివని అప్సరసలాగావున్నావని నమ్మి మోసపోయాను. కామవాంఛకు శీలాన్ని ఆహుతిచేసే పతితవు నీ అందానికి వెనుక ఒక అఘాతం వుందని లోకులు చెప్పినా వినకుండా నిన్నుపెళ్లిచేసుకొన్నాను. నిన్నుగురించి ఎన్నో తియ్యనికలలు కన్నాను. నీవు నాముందు నటించేదంతా కపటప్రేమనని ఈనాడు ప్రత్యక్షంగా చూశాను నీలాంటి నీచురాలికి నా యింట్లో స్థానంలేదు అంటూ బయటకు లాక్కొనివెళ్లి గేటుతలుపు బిడాయించుకొని లోనికెళ్లాడు జనార్ధన్.

అప్పటికి రాత్రి రెండు గంటలు అయింది. నిద్రపోతున్న జనార్ధన్ ఛీ నీచురాల నా యింట్లో నీవు ఉంటానికి అనర్హురాల వంటూ లేచికూర్చొని పడకగదిఅంతా కలయచూశాడు. గదంతా నిశ్శబ్దముగా వుంది. ప్రక్కనేవున్న భార్య అమ్మాజిని చూసిన తరువాత అర్థం చేసుకొన్నాడు తను చూసిన దంతా కల ప్రభావమని. ★

---

## బాబిగాడి ఘనకార్యం

మా బాబిగాడు ఒకసారి హొటల్‌కి వెళ్లి రెండు యిడ్లీతిని, ఆరు యిడ్లీ పార్సిల్ చెయ్యమన్నాడు.

బాబిగాడు తిన్న రెండుయిడ్లీ చెప్పకుండా "ఆరు యిడ్లీలు పార్సిల్" అన్నాడు సర్వర్. హొటల్ మేనేజర్ చేతిలో అరణాలుపెట్టి, వాళ్ళ తెలివి తక్కువకి ముసిముసినవ్వులు నవ్వుకుంటూ బయటికి వచ్చాడు. ఇంటికి వచ్చి తానుచేసిన ఘనకార్యం అందరికి చెప్పాడు. తీరా పొట్లం విప్పిచూశాడు. మోసం ... అందులో సరిగ్గా నాలుగు యిడ్లీలే వున్నాయి. ఎవరిది మోసం?... ఎవరిదీకాదు.

"టోపీ బలే వేశాడే" అంటూ క్షణం కూడా అక్కడ నిలవలేకపోయాడు అందర్లో. బాబిగాడు చేసిన ఘనకార్యానికి ఆరోజు యింట్లో నవ్వనివారులేరు.

కె. యస్. గిరీశ్వరరావు

* * *

## చేతికందింది...

నా స్నేహితుడు రామారావుకి ముంతమామిడి పప్పులంటే చాల ఇష్టము. ఎవరైన ముంతమామిడిపప్పులు వేసిన వుప్మామావు, పొంగళి లేక పరమాన్నం యిచ్చినా, పప్పులను వేరుచేసి తర్వాత నోట్లోవేసుకొనేవాడు. ఇదిచూచి నాకు అప్పుడప్పుడు నవ్వుకూడ వచ్చేది.

ఒకనాడు నేను రామారావు అయ్యార్ హొటల్‌కు పోవడము, రెండుప్లేట్లు పొంగలి ఆర్డరివ్వడము జరిగేయి. పొంగలివచ్చి రావడంతోనే ఒకక్షణంలో ముంతమామిడి పప్పులను తీసి ప్లేటున ఒక ప్రక్కవుంచి పొంగలి మాత్రము తినడం మొదలు పెట్టాడు. ప్లేట్లు కాళీ చేయటం(ముంతమామిడిపప్పులుతప్ప) జరిగింది. ఇంతలో మాదృష్టి వెనుక కుర్చీలో కూర్చున్న మా పాత స్నేహితుడు గోపాలరావు మీదికి వెళ్లింది. అతనిని పలుకరించుదామని మేమిద్దరం వెనుకకు తిరిగితిమి. మళ్లీ తిరిగిచూచే సరికి, ఆ జీడిపప్పుల ప్లేటు టేబిల్‌మీద నుండి మాయమైనది. అది హొటల్ క్లీనర్ చేతిలో వుండటంచూచి నాస్నేహితుడు రామారావు బిక్కమొగము వేసినాడు. నాకు మాత్రం నవ్వు ఆగింది కాదు.

సి. ఎమ్. రావు.

* * *

## "కుక్క బుద్ధి"

పూర్వం బదరికా వనంలో మృకండుడు అనుమహాఋషి తపస్సు చేసుకుంటూండేవాడు. మృకండుడు ఒక కుక్కపిల్లను చేరదీసి పెంచుతుండేవాడు. ఋషి అండన కుక్కపిల్ల క్రమేణా పెద్దదయింది. ఒక నాడు కుక్కవునికి పసికట్టి భక్షించడానికి వచ్చింది ఒకపులి. కుక్కపైగల వాత్సల్యం కొద్దీ కుక్కను పులిగా మార్చాడు మృకండుడు. పులిపలాయనం చిత్తగించింది మరి కొన్నాళ్లకు సింహమొకటి కుక్కసంగతి తెల్సుకోవటానికివచ్చింది. మృకండుడు కుక్కనుమళ్ళీ సింహంగా మార్చాడు. సింహం పారిపోయింది. కుక్కకు సింహంగానే వుండిపోవాలని కోరిక కలిగి, మృకండుని హతమారిస్తే తనకోరిక నెరవేరుతుందని మృకండునే మీదకు దూకింది. ఉగ్రుడైన మృకండుడు, సింహాన్ని కుక్కగామార్చి, తరిమేశాడు.

అందుకే అల్పజాతికి అధికారమివ్వకూడదంటారు! గవ్వా కన్నారావు.